
ఐ.వి.యస్
అచ్యుతవల్లి

"అబ్ క్యా మిసాల్ దూఁ మై తుమ్హారే  బాబ్ కి" పాడు కుంటూ ఎదుటి బెర్తుమీది అందమైన  అమ్మాయిని చూసి కాలుక్కరుచుకున్నాడు లోకనాథం. వెన్నెల  లు. ఆకాశంలో చెదురుమదురుగా మబ్బుతునకలుండటంవల్ల వెన్నెల మసక మసకగా, చిందరవందరగా, జాడజాడలుగా  మిమీద పరుచు కుంటోంది. రైలు ముందుకుపోతూంటే  ట్లూ చిన్నచిన్న గడ్డిదుబ్బులూ వెనక్కిపోతున్నాయి.

లోకనాథం ఎదుటి అమ్మాయినే :  కగా చూశాడు. ఫస్ట్‌క్లాస్ కంపార్టుమెంటులో లోకనాథం అం  రకూ ఒంటిగా ప్రయాణిస్తున్నాడు. ఆ ఏకాకితనం భరించలేని  కంపార్ట్‌మెంటు, ఒక అందమైన అమ్మాయిని అతనికి జంటగా చే  ంది. లోకనాథం తనవేపు పరీక్షగా చూడడం గమనించిన ఆ  మ్మాయి తల కిటికీ బయటకు పెట్టి, ఆకాశాన్ని చూస్తూ కూర్చుంది

లోకనాథం ఈ అమ్మాయి ఏ స్టేషన్  ఎక్కిందా అని ఆలోచిస్తున్నాడు. నెల్లూరు వచ్చేవరకూ లోక  ం మెలకువగానే వున్నాడు. నెల్లూరులో కాస్త మగతగా నిద్రప  ంది. లోకనాథా నికి మెలకువగా వున్నంతసేపూ ఏవో పా  పాడుకోవటమనే అలవాటుంది. అలాగే జాగ్రదవస్థలోకి వస్తూనే  పై పాట పాడుకో బోయి, ఆ అమ్మాయిని చూసి ఆపేశాడు  అనుకోకుండానే, అతనిచేయి ఒకసారి క్రాపింగ్‌ని సరిచేసిం  కాటిన్ దారల పైజామా, కట్ బనీను, చల్లని బయట గాలీ,  పైవలి ఫాన్ గాలీ, అతని శరీరాన్ని గిలిగింతలు పెడుతున్నా  . కాసేపు ఆ అమ్మాయిని పరీక్షగా చూసేసరికి, అతనికి  లింతలొచ్చాయి. అనుకోకుండానే అతని తలప్రక్కకు వాలింది.  కళ్ళు అరమూతలు పడ్డాయి....

అందమైన ఆ అమ్మాయి, అర్థరాత్రివే  ఒంటిగా ప్రయా ణిస్తోందంటే అందుకు కొంత కారణం వు  డాలి! అదే అను



కున్నది, లోకనాథం  సు ప్రమనస్సు!

తెల్లవారబోతో  ంది. రైలు బెజవాడ చేరింది. లోకనాథం లేచి ముఖం కడుక్కు  , "కాంటీన్"లోనికి వెళ్ళి, కాఫీ ఫలహారం తీసుకొని వొచ్చాడు.  స్తూనే, ఆ అమ్మాయి ముఖం నీరసంగా వుండటం గమనిం  ళ్ళీ కాంటీన్‌లోకిపోయి, కాఫీ, ఇడ్లీన్ను పార్శిలు కట్టించి, అ  ర్శిలు పట్టుకొచ్చి, ఆ అమ్మాయిముందు పెట్టాడు. ఆ అమ్మా  ముఖం చిన్నబోయింది.

"తీసుకోండి!" అన్నాడు ప్రార్థనగా.

"వొద్దు!" న  గా అంది ఆ అమ్మాయి.

"నా గెస్ట్‌గా  సుకుందుకు మీ కెందుకు అభ్యంతరం?"

"నాదగ్గర  బ్బులున్నాయి. ఒకళ్ళ గెస్ట్‌గా ఆహార పానీయాలు గడుపు  లసిన స్థితి నాకేం పట్టలేదు." దుఃఖంగా అంది.

"మనది భా  దేశం! ఆధ్యాత్మికంగా వున్నతమైన మన భారతదేశంలో, అ  పూజ, మన విదుక్తధర్మం! మీకు తెలియ నిది కాదనుకుంటా  . మీరు చదువుకున్నారనుకుంటాను."

"బి. ఎ. చ  లని వుండేది."

"మరి ఎందు  చదవలేదు?"

"కారణం మీ  కనపట్టంలేదా?"

ఆమెవేపు చ  శాడు. సాదా చీటీ పువ్వుల పరికిణీ, వెలిసి పోయిన వోణీ వేసు  ంది. చేతులకి నల్లని మట్టిగాజులు.

"ఊఁ! అం  ఎంతవరకు చదువుకున్నారు?"

"సెకండరీ  ్ ట్రైనింగ్ అయ్యాను. గర్ల్సుస్కూలులో పనిచేస్తున్నాను."

"అల్లాగా!  తవరకూ వెడుతున్నారు?"

"రాజమండ్రి వెడతాను. అక్కడ మా స్నేహితురా లుంది."

"మరి అమ్మా నాన్నా?"

"ఉన్నారు! అందరికీ వున్నారు. నాకూ వున్నారు. నా జీతం అంతా తీసు  ంటారు. ఇంట్లో ఖర్చుపెట్టేస్తారు. ఆఖరికి నాకో మంచి చీర  సుక్కుందామన్నా డబ్బివ్వరు. నా తరువాత ఆరుగురు చెల్లెళ్ళు  రు. వాళ్ళకి అక్షరమ్ముక్కలు అంటలేదు. ఇద్దరు తమ్ముళ్ళు  రు. వాళ్ళు ఇల్లుపట్టరు. మాకు తాతా బామ్మా వున్నారు. తాతకి గంజాయిదమ్ము అలవాటు! బామ్మకు నల్ల మందు అలవాటు! మా నాన్నకు పేకాట అలవాటు. మా అమ్మకి పిల్లల్ని కనటం అలవాటు! చాలా కాలంనించీ ఈ అలవాట్లు నిరాటంకంగా జ  గుతున్నాయి మా ఇంట్లో. వాళ్ళు మారని అలవాట్లలో నా  పాదన వృధాచెయ్యటం నా పొరపాటు! అది తెలుసుకుందుకు  ఏళ్ళు పట్టింది నాకు. తెలుసుకున్నాక, అది తెలుసుకోవటం  లంగా తప్పించుకుందామనే పాటులో నానా అగచాట్లూ పడ్డాను. చివరికి ఎవ్వరితో చెప్పా పెట్టకుండా ఇలా వచ్చేస్తున్నాను."

లోకనాథ  ం కాలిపడ్డాడు. ఆ అమ్మాయివేపు తదేకంగా చూశాడు.

"కాఫీ తీ  ండి చల్లారిపోతోంది!" అన్నాడు. అంతకన్నా ఏం మాట్లాడాలో  లోకనాథానికి తెలియదు.

"చూడండీ మనం ప్రయాణీకులం! ఎవరి స్టేషన్‌లో వాళ్ళం దిగిపోతాం. ఆ మాత్రందానికి ఈ యిచ్చిపుచ్చుకోడాలు దేనికి?"

"ముందే చెప్పాను. అతిథి మర్యాద పాటించమని!"

"ఈ పట్టాలు ఎప్పుడైనా కలుస్తాయంటారా?"

"ఎప్పటికీ కలవ్వు! ఒకవేళ కలిసినా రైలు బోల్తాపడుతుంది."

"అది నిజం! కలవనిదానికి ఈ ఇచ్చిపుచ్చుకోవటం దేనికి?"

"సారీ!" తేలిగ్గా నవ్వాడు లోకనాథం. ఆకాశం అంతా పచ్చరంగుల్లో కనపడింది లోకనాథానికి. వేయికోకిలలు కోటి లతాల కంఠాల నావేశించి, రైలు కట్టెచుట్టూ ఎగురుతూ పాడుతున్నట్లు విన్పించింది లోకనాథానికి.

"తీసుకోండి! కాఫీ ఫలహారం." అన్నాడు మళ్ళీ.

"మీరో!"

"నేను తీసుకునే, మీకోసం తీసుకు వచ్చాను."

"నన్ను గమనించారన్నమాట.... రాత్రంతా గమనించారన్నమాట!" లజ్జతో కందిపోయిందామె.

ఆ లజ్జాన్వితను గమనించి ముగ్ధుడైపోయాడు లోకనాథం.

"నీకు లజ్జవేయటంలేదా?" అంటాడు దేవదాసు.

"నా లజ్జని నువ్వు కప్పెట్టుతావనే ఆశతో వొచ్చాను. నా లజ్జ ఒక్క నీముందే దేవదా!" అంటుంది పారూ.

"పారూ!" అన్నాడు లోకనాథం.

"నా పేరు లీలా!" అంది సవ్వినతంగా.

"లీలా! నా పేరు లోకనాథం. లిటరేచర్ ఆనర్స్ ప్యాసయ్యాను. బాగా పాడుతాను. నాకు రఫీ పాటలంటే యమ యిష్టం!"

"మీ అర్హతలు ఎంచటానికి నా కర్హత లేదు. నాకు పాటలంటే చాలా యిష్టం! అందులో రఫీ పాటలంటే మరీ ఇష్టం!"

ఇంతలో టిక్కెట్టు కలెక్టరు వొచ్చాడు. లోకనాథం దర్జాగా తన టిక్కెట్టు తీసి యిచ్చాడు.

"మీది?" అన్నాడు టిక్కెట్టు కలెక్టరు.

లీల గాభరాగా పెట్టె వెతికింది. టిక్కెట్టు లేదు. పర్సు కూడా లేదు.

"అరే! ఎక్కడో పోయిందండీ!" అంది లీల దిక్కగా.

"ఇల్లాంటి సరుకుని చాలా చూశాను. పద దర్జీక్రినర్!" తప్పుపుచ్చుకోపోయాడు టికెట్ కలెక్టర్.

"ఆగండి!" అన్నాడు లోకనాథం.

"ఏమిటి!"

"ఆమె నా భార్య! తెనాలిలో కలుసుకుంది. పొరపాటున పర్సు పారేసుకుంది. దానికింత అవమానం చేయాల్నా? ఎంతో చెప్పండి డబ్బు ఇచ్చేస్తున్నాను."

లీల కృతజ్ఞతగా చూసింది లోకనాథం వేపు.

"సారీ! ముందు చెప్పారు కారేం?" అన్నాడు టికెట్ కలెక్టరు.

"యాక్టింగ్ ఎలావుందో చూద్దామనిపించింది!" అన్నాడు ధీమాగా లోకనాథం.

"ఓస్ వారే! వస్తానండి!" అంటూ ఎక్సెస్ పుచ్చుకుని దిగిపోయాడు టికెట్ కలెక్టర్.

"రక్షించారు మీరు!" అన్నది లీల.

"ఇకముందు కూడా రక్షించాలి అను లీలా!"

లీల సిగ్గుగా మొగ్గలా నవ్వింది. లోకనాథం తన్మయత్వంతో లీల భుజాలు పుచ్చుకుని దగ్గరకు తీసుకోబోయాడు......

రైలు ఒక్క కుదుపుతో ఆగింది. లోకనాథం తల కిటికీ అద్దకమ్మీకి తగిలి టక్కుమని మెళకువ వచ్చింది. స్టేషనంతా ఫ్లడ్‌లైట్ల వెలుతురుతో సందడిగా వుంది. లోకనాథానికి కళ్లు మండుతున్నాయి. స్టేషన్‌లోకి చూశాడు. తెనాలి స్టేషన్ అది! అయితే, ఇందాకట్నించీ, తను కలగన్నాడన్నమాట! తనలో తనే నవ్వుకుంటూ "లేవేటరీ"లోకి వెళ్ళాడు.

వస్తూ వస్తూ ఆ అమ్మాయివేపు పరీక్షగా చూశాడు. ఆ అమ్మాయి బెర్తుమీద వొంపుగా పడుకుని, నిద్రపోతోంది. అతని కలలో కన్పించినట్లు, చీటీపువ్వుల పరికిణీ వోణీ కాకుండా, పల్చని లేత గులాబీరంగు చీర కట్టుకుంది. దోసెడు వెడల్పు జరీ అంచు వుంది ఆ చీరకి. చేతులకి నల్లని మట్టిగాజులుకాక, అయిదారు జతల మిలమిల మెరిసే బంగారు గాజులున్నాయి. సన్నగా పొత్తుగా వున్న ముక్కుకి రవ్వల ముక్కుపుడక మెరుస్తూంది. చెవులకి రవ్వల దుద్దులున్నాయి. మెళ్ళో అయిదారు పేటల గొలుసులు గజిబిజిగా మెరుస్తున్నాయి. ఆమె చెంపల నునుపుల్లో రవ్వల దుద్దుల తళుకు ప్రతిఫలిస్తోంది. లోకనాథం తనకు వచ్చిన కలను తల్చుకుని నవ్వుకుంటూ, తన బెర్తుమీదకు పోయి కూర్చున్నాడు. వొంటినిండా నగలతో జంటలేకుండా ప్రయాణిస్తున్న ఆ యవ్వనివేపు సాలోచనగా చూశాడు. రైలు బయలుదేరింది. ప్రాతఃకాలపు చల్లనిగాలి హాయిగా చల్లగా జో కొడుతోంది......

హఠాత్తుగా మెలకువ వచ్చింది ఆ యువతికి. గుమ్మం దగ్గరకు వెళ్ళింది, రైటు స్పీడందుకుంది. కొలకలూరు, దుగ్గిరాల మొదలైన స్టేషన్లు వెనక్కుపోతున్నాయి. ఆ యువతి కాసేపు లోకనాథంవేపు పరీక్షగా చూసింది. లోకనాథం కళ్లు సన్నగా తెరిచి ఆ యువతిని పరీక్షిస్తున్నాడు. యువతి లోకనాథం నిద్రపోతున్నాడని ధ్రువపరుచుకుంది. మెల్లిగా తలుపుతీసింది. పమిట చెంగు నడుంచుట్టూ తిప్పి బిగుతుగా మొలలో చెక్కుకుంది. కళ్లు మూసుకుంది. అస్తమిస్తున్న చంద్రుడి వెన్నెల్లో ఏదో కాలువ కట్ట కనిపించింది. రైలు "టకా టక్ టకా టక్" అంటూ చప్పుడవుతోంది. ఇంక ముందుకురికి అగాధంలా కన్పించే కాలవలో

బాత్ ఏక్ రాత్ కీ

పడదామని,ముందుకు వంగబోయింది. లోకన ం బలమైన రెండు చేతులూ ఆమె భుజాలను పుచ్చుకుని వెనక్కు ాగ్గేయి. తలుపును మూసేశాడు. ఆమె చేసేదిలేక ఏడుస్తూ ెరుషీద కూలబడి పోయింది.

"దేనికా నిరాశ?" అన్నాడు లోకనా ం. ఆమె వల్చటి వమిటలోంచి మాంగల్యాలు మెరుస్తూ కన్పిం యి.

"నా బ్రతుక్కి నిరాశకాక మరేవ ంటుంది?" అమె దుఃఖంగా అంది.

"బ్రతుకు బరువును పంచుకుంటే తేలి తుంది. మీ కష్టం తరం లేకపోతే మీ చరిత్ర వినటం నాక్కేమీ ష్టం కాదు. మీరు చూడబోతే ఉన్నత కుటుంబంలోంచి వచ్చి వారల్లే వున్నారు" అన్నాడు లోకనాధం.

"మీరు పొరపాటు పడుతున్నారు. నేన ఉన్నత కుటుంబం లోంచి రాలేదు. మేము చాలా పేదవాళ్ళము. కాని నాలో కూడా ఆశలూ, ఆశయాలూ వుంటాయని గమనించ దు గౌరీపతి."

"ఎవరా గౌరీపతి?"

"ఒక లక్షాధికారి. ఒకరోజు వీధికొళాం దగ్గర్నుంచి నీళ్లు తెచ్చుకుంటోంటే నన్ను చూశాట్ట. మా నాన్న వొచ్చి అడిగాడు. వెంటనే మా నాన్న సంబరపడి అయనకిచ్చి ళ్ళిచేశారు."

"అదృష్టం మిమ్మల్ని కోరి వరించింద ్నమాట!"

"కాదు. నన్ను కోరి వధించింది— దృష్టదేవత! మా అమ్మకి, నాన్నకి ధనలోపంవల్ల డబ్బుమీద శకాని, నా మనసు అక్కర్లేకపోయింది. నేను హిందీ విశారద పా పయ్యాను. పిల్లలకి ప్రైవేట్లు చెప్పుకుంటూంటే యాభయి రూ యలు వొచ్చేవి. నాన్న కోమటికొట్లో గుమాస్తాగా పనిచేసేవా . అయన తెచ్చే నలభయ్ రూపాయలతో మా సంసారం క్కగానే గడిచి పోయేది. అలాంటిది ధనంమీది వ్యామోహం నన్ను అయిదు వేలు పుచ్చుకుని, గౌరీపతి వరం చేశారు. ్కి నేను బిడ్డననే సంగతి విస్మరించారు. వాళ్ళు కోరిన డబ్బు ళ్ళ చేతుల్లో పడింది కనుక, వాళ్ళకి నేనేమయినా అక్కర్లేదన్నవ ు."

"అలా అనుకోకండి. వాళ్ళు ఇది రలో నంసారం గిజాటుగా నడుపుకోవటం అలవాటు అయి వారు. వాళ్ళున్న పరిస్థితిలో, మీకు వేలుపోసి వరుణ్ని కొని ల తాహతులేదు. కోరివచ్చినవారి కోరిక తీర్చకపోవటంలో వా కు లబ్ధి కనిపించ లేదు. ఇంక జమీందారీ పాయీలో మీ జీవిత ఆనందయుతంగా నడుస్తుందని ఈ పెళ్ళి చేసివుంటారు. అం మాత్రంచేత తల్లి దండ్రులకి కడుపుకోత చేస్తారా? కట్టుకున్న ర్తని, కాంక్షలని కాలితో నేలరాస్తారా?" ఉద్వేగంగా అన్నాడు ోకనాధం.

"అయన భర్తకాదు. నాపాలిటి యమ హూత. వట్టి అనుమానం మనిషి. బయటకుపోతూ తలుపుల టికి తాళాలువేసి మరీ పోతాడు. నేను కిటికీదగ్గర నిలచోకూడదు తోటలో సరదాగా పచార్లు చేయకూడదు. నేను అయనకి ఒక గు ధనంగా కనపడి తాను. నేనొక సజీవ ప్రాణిని అనీ, నాకూ లుగురిలో తిరగాలనీ, సినిమాలూ, వింతలూ చూడాలనీ వు టుందనే సంగతి అయనకి యెప్పుడూ, నేను బ్రతికుండగా జ్ఞా ం రాదు."

"అయనకి ంత ఖాయిదాలో పెట్టాలనిపించడానికి మీ అందమే కారణమ ంటాను." అనకుండా వుండలేకపోయాడు లోకనాధం.

ఆ యువతి ాభరాగా నవ్వింది.

"నా అంద కాకుండా అయన వయస్సు కూడా కారణమే" అంది.

"ఎంత ంటుందిట శ్రీవారి వయస్సు?" జిజ్ఞాసగా అడిగాడు లోకనా .

"షుమారుగా అరవై అయిదు, అరవై ఆరు దాకా వుండొచ్చును" నిబ్బరంగా చెప్పింది ఆ యువతి.

నిర్ఘాంతపో ాడు లోకనాధం. ఆమెవేపు దీనంగా చూశాడు.

"ఇప్పుడు చెప్పండి. నా బ్రతుకులో నిరాశకాక మరేముంటుందో!"

ఏం చెప్ప ాడు? తనుమాత్రం? కాని ఒకటిమాత్రం అన్నాడు—

"అదే స్థితి నేనున్నట్టయితే, నా ఆస్తంతా వెచ్చించి, మీకు శుభ్రమయిన సంబంధాన్ని వెతికి పెళ్ళిచేసి వుండేవాణ్ని" ఆ యువతి కళ్ళు టాలున మెరిశాయి.

"ఇప్పుడేం ంచిపోయింది. నాదగ్గర యాభయి నవరసుల




బంగారం వుంది. అది అమ్మి పెట్టి ఆ పవిత్రమైన సంబంధం ఏదో వెతికి మీరు పెళ్ళిచేయకూడదా ఏమిటి?" అన్నది.

లోకనాథం ఆలోచిస్తున్నాడు. ఏం చెప్పాలో అతనికి తెలియటంలేదు. బాగా తెల్లవారిపోతోంది. రైలు బెజవాడ చేరబోతోంది. "టకాటక్ టకాటక్" అంటూ పట్టాలు మారుతోంది.

"ఏం మాట్లాడరేం! అంతమాత్రానికేనా నా మానాన నన్ను చావనీకుండా బ్రతికించారు! అదుగో రైలు ప్లాటుఫారమ్ చేరబోతోంది. ఈపాటికి, మా ఆయన పోలీసు రిపోర్టు ఇచ్చే వుంటారు. రైలు ఆగగానే, సి.ఐ.డి లు వచ్చి నన్ను పట్టుకపోతారు. ఒక సారి పారిపోవటానికి ప్రయత్నించాను కనుక, నన్నింకా ఎక్కువ బాధలతో పెడతారు. వచ్చని పచ్చికబయళ్ళు, నీలాకాశంలో ఎగిరే పిట్టలనూ చూట్టానికి నేను నోచుకోలేదు. ఈపాటికి చచ్చి స్వర్గంలో రంభా, మేనకా తిలోత్తమల సరసన నృత్యం చేయాల్సిన నా ఆత్మని ఈ భౌతిక ప్రపంచపు నరకయాతనలని






అనుభవించమని సజీవంగా నిలబెట్టారు. నన్నిందుకేనా చావనీకుండా బ్రతికించింది చెప్పండి!"

"చూడండి! మీ పేరూ?"

"నా పేరు ఇందిర" అన్నది ఆ యువతి దుఃఖంగా.

"చూడండి! ఇందిరగారూ! మీరు నన్ను పూర్తిగా అపార్థం చేసుకున్నారు. మిమ్మల్ని నేనెందుకు రక్షించానో, మీకంటే బాగా నాకు తెలుసును. నేను లిటరేచర్ ఆనర్స్ ప్యాసయ్యాను. ఎక్కడో అక్కడ ఉద్యోగం వస్తుంది. కనుక, నా కాళ్ళమీదే నిలబడగలను. అందుచేత నేనెవరికీ బెదరనవసరం లేదు. అందుకని, మీరు అంగీకరిస్తే...."

"అంగీకరిస్తే!" నమ్మలేనట్టుగా చూసింది ఇందిర.

"పెళ్ళి ఇందూ!"

"పేరే నా లోకం!' అంది ఇందిర తియ్యగా.

"నా పేరే లోకనాథం!" అన్నాడు లోకనాథం ముద్దుగా. ఇందిర పేరు అతని కాళ్ళమీదకు వంగబోయేంతలో, లోకనాథం, ఆమె రెండు భుజాలూ పట్టుకుని గాఢంగా తన హృదయానికి హత్తుకోబోయాడు. "ప్లాట్‌ఫారమ్ మీదికి మద్రాస్ మెయిల్ వచ్చుచున్నది" అనే ఎనౌన్స్‌మెంట్ మైక్‌లో బిగ్గరగా వినపడుతోంది. లోకనాథం మెల్లిగా కళ్ళువిప్పి ఎదరకు చూశాడు. వళ్ళంతా నీరసంగా వుంది. మెయిల్ ప్లాట్‌ఫారమ్‌మీద ఆగింది. పంపుల్లలూ, కాఫీ, టీలు అన్నీ ఒకే గొంతులో ప్రయాణీకులని హెచ్చరిస్తున్నాయి.

"ఏమండీ! లేవండీ! స్టేషనొచ్చింది!" ఎదుటి బెర్తుమీది యువతి లేచినించుని అంటోంది. లోకనాథం ఆశ్చర్యపోయాడు. మెల్లిగా లేచి కూర్చుని బద్ధకంగా ఆవులించాడు.

"అబ్బ! దిగండి! అంటోంది ఆ యువతి చిలిపిగా.

"అప్పుడే అధికారం చెలాయిస్తున్నావా?" అందామనుకున్నాడు లోకనాథం. కాని అప్పర్ బెర్తుమీంచి, తెల్లని రెండు పాదాలు క్రిందికి వ్రేలాడటం చూసి నిర్ఘాంతపోయాడు. ఆ పాదాలు గల ఆరడుగుల పొడుగునున్న అందమైన శాల్తీ బద్ధకంగా క్రిందికి దిగింది. ఆ యువతి ముసిముసిగా నవ్వుకుంటూ, లెదరు సూట్‌కేస్, బెడ్డింగ్, వళ్ళబుట్టలూ క్రిందికి దించటంలో నిమగ్నమైపోయింది. అతను టర్కీష్‌టవల్ భుజంమీద వేసుకుని క్రిందికి దిగి, వెయిటింగ్ రూంకేసి నడిచి వెళ్ళిపోయాడు. ఆ అందమైన అమ్మడు క్రిందికి దిగి పోబోతూంటే—

"మాడమ్! మీ పేరేమిటి! ఎక్కడో చూసినట్టుంది." అన్నాడు లోకనాథం.

"అప్పుడే మర్చిపోయావా లోకం!" అంది ఆ యువతి నవ్వి.

"అదే, నువ్వు ఇందిరవా, లీలవా అని...."

"అబ్బే! మన బ్యాచ్‌లో ఆ పేరుగల అమ్మాయిలు లేందే, లోకం! నా పేరు వెంకమాంబ. నా నెంబర్ "థర్టీవన్" సెకండ్ క్లాసు వచ్చింది నాకు. నీకు ఫస్ట్‌క్లాసు వొచ్చిందిగా? వస్తా. గుడ్‌బై!" వెళ్ళిపోయింది వెంకమాంబ. రైలు కదిలింది.

"ఇన్సాన్ క్షిబన్‌గయాహై కి రస్కే మెహతాబుకి— అబ్ క్యామిసాల్ దూఁ" సీటుమీద కాళ్ళు బార్లా చాపుకుని హాయిగా, ఫ్రీగా పాడుకుంటూ ప్రయాణిస్తున్నాడు లోకనాథం.

* * *